క్లుప్తంగా

ఆకట్టుకున్న మాధవపెద్ది గీతాలు



నందిగామ: పట్టణంలోని ముక్కోటి మండపంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు శుక్రవారం రాత్రితో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా చివరిరోజు ప్రముఖ సినీ సంగీత దర్శకుడు, నేపథ్యగాయకుడు మాధవపెద్ది సురేష్ ఆలపించిన పలు సినీ గీతాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అనంతరం వక్తలను సత్కరించారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన



మక్కపేట(వత్సవాయి) : మండలంలోని మక్కపేటలో చేపట్టిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ పనులను దేవాదాయ ధర్మాదాయశాఖ స్థపతి సతీష్ పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలని సూచించారు. గ్రామస్తులు, దేవాదాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఆయనవెంట అర్చకుడు అత్తలూరి యుగంధర్‌శర్మ ఉన్నారు.

ఆలయ చైర్మన్ 'జంగాల'కు సత్కారం



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ వారి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావును శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షుడు కె.ప్రహ్లాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రహ్లాద్ మాట్లాడుతూ శ్రీతిరుపతమ్మవారి ఆలయ చరిత్రలో ఇప్పటివరకు ఒక బీసీని చైర్మన్‌గా నియమించడం జరగలేదన్నారు. ఇదంతా కేవలం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు. బీసీలను తగిన ప్రాధాన్యమిచ్చారంటూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ సంఘ పేట నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వై.విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అంగజాల కాశీరాజ్, కొలిపాక బ్రహ్మం, దేవరకొండ శ్రీనివాసరావు, చేని రాంబాబు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత



జుజ్జూరు(వీరులపాడు): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీపీ కోటేరు లక్ష్మి, సచివాలయ అధికారులకు సూచించారు.మండలంలోని జుజ్జూరు మండల పరిషత్ కార్యాలయంలో క్రీడాపోటీలకు సంబంధించిన సామగ్రిని శుక్రవారం ఆమె సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తున్నారని వివరించారు. ఎంపీడీవో అరుంధతీదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేవుడి దగ్గర రాజకీయాలు తగవు

ఆలయ చైర్మన్ జంగాల



పెనుగంచిప్రోలు: దేవుడు దగ్గర రాజకీయాలు చేయడం తగదని శ్రీతిరుపతమ్మవారి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు అన్నారు. పెనుగంచిప్రోలులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏముఖ్యమంత్రి చేయని విధంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అదేక్రమంలో అమ్మవారి ఆలయ చైర్మన్‌గా గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీవర్గానికి చెందిన తనకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అవకాశం కల్పించారన్నారు. ఈ విషయాన్ని జీర్ణించు కోలేని కొందరు పాలకవర్గంపై కోర్టుకు వెళ్లడం దారుణమన్నారు. తమ పాలకవర్గంలో అందరూ హిందువులే ఉన్నారని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో లభిస్తున్న పదవులు, గుర్తింపును చూసి తట్టుకోలేని కొందరు చేస్తున్న అనవసర రాద్ధాంతాన్ని ఇకనైనా వారు మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ పాలక వర్గ సభ్యులు పాలాది వెంకటరమణ, కొలిపాక రాము, దేవరకొండ శ్రీనివాసరావు, బెజవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పండుటాకులకు కొత్త పండుగ

- అవ్వాతాతలకు శుభవార్త
- పింఛన్ రూ.2,750 నుంచి రూ.3వేలకు పెంచిన సీఎం జగనన్న ప్రభుత్వం
- జనవరి ఒకటో తేదీ నుంచి అమలు
- కొత్తగా 441 పింఛన్లు మంజూరు
- హర్షం వ్యక్తంచేస్తున్న పింఛన్‌దారులు



పింఛన్‌దారులతో జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను(ఫైల్)

పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట : కొద్దిరోజుల్లో కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టబోతున్నాం. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పండుటాకులకు తీపికబురు చెప్పింది. పింఛన్‌గా లబ్ధిదారులకు ఇచ్చే సొమ్మును పెంచింది. దీంతో మలిసంధ్య వేళలో ఉన్న వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులు చిందాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ఇచ్చిన హామీకి కట్టుబడి నిలిచారు. వైఎస్సార్ పింఛన్ కానుక కింద ఇప్పటికే నెలకు రూ.2,750 అందిస్తున్న పింఛన్‌ను రూ.3,000కు పెంచారు. ఈ పెంచిన మొత్తాన్ని రానున్న కొత్త ఏడాది జనవరి ఒకటో తేదీన పంపిణీ చేసేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. దీంతో అవ్వాతాతల ముఖాల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. పింఛన్ మొత్తం రూ.3వేలు చేస్తానంటూ ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం జగనన్న ఇచ్చిన హామీ మరో మూడురోజుల్లో సంపూర్ణంగా నెరవేరబోతోంది.

గత పాలకుల హయాంలో..

గత టీడీపీ పాలనలో కొత్త పింఛన్ కావాలంటే పింఛన్ పొందుతున్న వారిలో ఎవరైనా మరణిస్తే ఆస్థానంలో మరొకరికి పింఛన్ ఇచ్చేవారు. అంటే ఎవరో ఒకరు పింఛనుదారు చనిపోతేకాని, కొత్తగా మరో అర్హుడికి పింఛను రాని దుస్థితి. కాని ఆ పరిస్థితికి పూర్తిభిన్నంగా...అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లుగా అర్హులందరికీ పింఛన్ మంజూరు చేస్తోంది. ప్రతినెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛన్ మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వలంటీర్లు అందజేసేలా ఓ స్పష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసింది.

33,243 మంది పింఛన్‌దారులు..

జగ్గయ్యపేట పట్టణంలో అన్నిరకాల పింఛన్లు పొందుతున్నవారు 4,973మంది ఉన్నారు. జగ్గయ్యపేట మండలంలో 9,953మంది, పెనుగంచిప్రోలు మండలంలో 8,649 మంది, వత్సవాయి మండలంలో 9227 మంది పింఛనుదారులు ఉన్నారు.నూతనంగా జగ్గయ్యపేట మండలంలో 200, పెనుగంచిప్రోలు మండలంలో 123, వత్సవాయి మండలంలో 118మందికి పింఛన్లు మంజూరయ్యాయి. గత టీడీపీ పాలనలో పెనుగంచిప్రోలు మండలంలో మొత్తం పింఛన్‌దారులు 5382మంది ఉండగా వత్సవాయి మండలంలో 7,500మంది జగ్గయ్యపేట పట్టణం, మండలంలో 8,012మందికి కలిపి 20,894మందికి పింఛన్ ఇవ్వగా, సీఎం జగనన్న అధికారంలోకి వచ్చాక ఇటీవల కొత్తగా మంజూరైన పింఛన్లతో కలిపి నియోజకవర్గంలో ఇక నుంచి ప్రతినెలా 33,243 మందికి పింఛన్ అందనుంది. ఇలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ మొత్తాన్ని రూ.2750 నుంచి రూ.3వేలకు పెంచడంపై వృద్ధులు, వితంతవులు, వికలాంగులు తదితర పింఛన్‌దారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ఇచ్చిన మాట నెరవేర్చారు..



మాలాంటి ముసలోళ్లు అందరికీ సొంత మనవడిలా ముఖ్యమంత్రి వైఎస్ జగమోహన్‌రెడ్డి ఎంతో మేలు చేస్తున్నారు.ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ..చెప్పినట్లుగానే పింఛన్‌ను రూ.3వేలకు పెంచారు. ఈ ముసలి వయస్సులో పింఛన్ డబ్బులు మాకు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

– భారతి, పెనుగంచిప్రోలు

జగనయ్య చల్లగా ఉండాలి..



ముఖ్యమంత్రిగా జగనయ్య వచ్చాక పింఛన్ ఇంటి వద్దకే వస్తోంది. వలంటీర్లు ప్రతినెలా ఒకటోతేదీన తెల్లవారు జామునే వచ్చి పింఛన్ సొమ్మును అందిస్తున్నారు. కొత్త ఏడాదిలో పింఛన్ పెరిగి రూ.3వేలు వస్తాయని వలంటీర్ చెప్పాడు. నాలాంటి వారికి ఈడబ్బు ఎంతో ఉపయోగంగా ఉంటోంది. మాలాంటి పేదలను ఆదుకుంటున్న జగనయ్య చల్లగా ఉండాలి. ఆయనకు మా దీవెనలు ఎప్పుడూ ఉంటాయి.

– గుంజి లక్ష్మీదేవి, పెనుగంచిప్రోలు

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..



జనవరి నుంచి రూ. మూడు వేల పింఛన్ ఇస్తామన్న ఈ ప్రభుత్వానికి ఫించన్‌దారులం రుణపడి ఉంటాం. వృద్ధులకు పింఛన్ పెంచి ఇవ్వడం సంతోషం. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారు. వృద్ధాప్యంలో కుటుంబసభ్యులపై ఆధారపడకుండా ప్రభుత్వం అందించే పింఛన్‌తో సంతోషంగా జీవనం సాగిస్తున్నాం. మాకు అండగా ఉంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మేము కూడా అండగా ఉంటాం.

– ఈవూరి శివరామమ్మ, పోచంపల్లి, జగ్గయ్యపేట మండలం

సీఎం జగన్‌కు అండగా ఉంటాం..



పింఛన్ కింద నెలకు రూ.3వేలు ఇస్తానంటూ గతంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అయ్యాక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారు. ఇంటికి పెద్దకొడుకులా వృద్ధులు, వికలాంగులు, వితంతువులను ఆదుకుంటున్నాడు. మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండటం మా అందరి బాధ్యత.

– వి.దుర్గారావు, వత్సవాయి.

దమ్మున్న ముఖ్యమంత్రి జగన్

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



కొత్తపేటలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కొత్తపేట(కంచికచర్ల) : వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో మీ కుటుంబానికి మేలు జరిగితేనే తమకు ఓటు వేయాలంటూ దేశ రాజకీయ చరిత్రలోనే దమ్ముగా చెబుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు అన్నారు. మండలంలోని కొత్తపేటలో శుక్రవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్న తీరును వారిని అడిగితెలుసుకున్నారు. ఆయా పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ప్రజలకిచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు.సంక్షేమ పథకాలను రాజకీయాలకతీతంగా అమలు చేస్తూ, అర్హులందరికీ పథకాల లబ్ధి చేకూర్చుతున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ఇంటి స్థలం, ఇళ్లు మంజూరు చేసి పేదలను ఆదుకున్నామన్నారు. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు కోరగా, జలజీవన్ మిషన్ ద్వారా గ్రామస్తులందరికీ తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సర్పంచి ప్రత్తిపాటి సునీత, ఉపసర్పంచి ముప్పాళ్ల సత్యనారాయణ, మాజీసర్పంచి ముప్పాళ్ల నాగేశ్వరరావు, గ్రామ గృహసారథుల మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, నాయకులు ప్రత్తిపాటి కృష్ణమూర్తి, మార్త శ్రీనివాసరావు, ముప్పాళ్ల అప్పారావు, మందా రామారావు, కార్యదర్శి వనిత, వీఆర్వో సుల్తానాబేగం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అడ్డగోలుగా వాహనాల పార్కింగ్

అవస్థల్లో నందిగామవాసులు



సరుకు రవాణా వాహనాల పార్కింగ్‌తో మెయిన్‌బజార్‌లో నిలిచిపోయిన ట్రాఫిక్

నందిగామ: కొందరు వాహనదారుల నిర్లక్ష్యం కారణంగా నందిగామ పట్టణంలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. అనేక ప్రాంతాలకు ప్రధాన వ్యాపార కూడలిగా ఉన్న నందిగామ పట్టణంలో రోజురోజుకు వాహనాల రాకపోకలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పట్టణంలోని మెయిన్‌బజార్‌లో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే సరుకుల రవాణా వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా మెయిన్‌బజార్‌లో పార్కింగ్ చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.

ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ సమయాల్లో పెద్దవాహనాలు, సరుకు రవాణా వాహనాల రాకపోకలను నిలిపివేసినప్పటికీ పోలీసుల కళ్లుగప్పి కొందరు వాహనదారులు సరుకులను దించేందుకు తమ వాహనాలను మెయిన్‌బజార్‌లో రోడ్డుపైనే నిలుపుదల చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అవరోధం ఏర్పడుతూ ఇతర వాహనదారులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నిలుపుదల చేసేవారికి ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధిస్తున్నా కొందరు వాహనదారులు ఏమాత్రం ఖాతరు చేయకుండా పోలీసుల కళ్లుగప్పి తమ వాహనాలను నిత్యం రద్దీగా ఉండే ప్రధాన వీధుల్లో పార్కింగ్ చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఇకనైనా పోలీసు అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై నందిగామ పట్టణ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ హనీష్‌ను వివరణ కోరగా నిబంధనలు పాటించని వాహన యజమానులకు జరిమానాలు విధిస్తున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

హోరాహోరీగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



జుజ్జూరులో కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు



గౌరవరంలో ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు

వీరులపాడు: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. మండలంలోని జుజ్జూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కబడ్డీ పోటీలను ఎంఈవో కెనడీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తోందని వివరించారు. సర్పంచ్ రమావత్ కోటి, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు, వైస్ ఎంపీపీ నాగుల్‌మీరా, సొసైటీ చైర్మన్ పూలా రాంబాబు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : మండలంలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు యువకుల కేరింతల నడుమ ఉత్సాహంగా సాగుతున్నాయి. భీమవరం, ఇందుగపల్లి, కాకరవాయి, కంభంపాడు, లింగాల, మాచినేనిపాలెం, మక్కపేట, మంగొల్లు, పెద్దమోదుగపల్లి, పోలంపల్లి, వత్సవాయి, వేమవరం గ్రామాల్లో క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఆయా పోటీలను గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మాధవి, వత్సవాయి పంచాయతీ ఈవో షేక్ ఇమామ్‌సాహెబ్, కార్యదర్శులు కె.సంక్రాంత్, వై పద్మ, చాందుసాహెబ్, మస్తాన్‌వలి, భానునాయక్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

జగ్గయ్యపేట: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీల్లో యువతీయువకులు ఆసక్తిగా పాల్గొంటున్నారు. గ్రామ స్థాయి పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. తిరుమలగిరి, గౌరవరం, బండిపాలెం, బూదవాడ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఆయా పోటీలను గ్రామ సచివాలయాల కార్యదర్శులు సత్యనారాయణ, తిరుపతిరావు, సంధ్య, జ్యోతి ప్రారంభించారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేట అర్బన్: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో భాగంగా పట్టణంలోని జెడ్పీ బాలుర హైస్కూల్‌లో శుక్రవారం కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను పేట మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, గౌరవరం సొసైటీ మాజీ అధ్యక్షుడు సయ్యద్ బాలసైదా, పెనుగంచిప్రోలు మండల సచివాలయాల కన్వీనర్ కన్నమాల శామ్యూల్ ప్రారంభించారు. క్రీడాకారులు ఆయా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. గౌరవరం కార్యదర్శులు మంగ, జగ్గయ్య, సచివాలయ సిబ్బంది దుర్గ, వెంకటేశ్వరరావు, యుగంధర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: ఆడుదాం..ఆంధ్రా క్రీడాపోటీలు పెనుగంచిప్రోలు మండలంలో హోరాహోరీగా సాగుతున్నాయి. స్థానిక కేవీఆర్ జెడ్పీ హైస్కూల్‌లో మూడు సచివాలయాల పరిధిలో క్రికెట్ పోటీలు జరిగాయి. కొణకంచిలో వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఆయా జట్ల క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. పోటీలను ఎంపీడీవో హర్షసాయి పరిశీలించారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల : మండలంలోని గండేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను సర్పంచి బొక్కా రవికుమార్ ప్రారంభించారు. యువతలో క్రీడానైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయని రవికుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా కంచికచర్ల, పెండ్యాల, మోగులూరు, గనిఆత్కూరు, పరిటాల, గొట్టుముక్కల తదితర గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఆయా పోటీలను ఎంపీడీఓ కే శిల్ప పర్యవేక్షించారు. ఉపసర్పంచి బీ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి జిల్లేపల్లి రత్నాకర్, హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పేటలో పోటీలను ప్రారంభిస్తున్న ప్రభాకర్, నాయకులు



కొణకంచిలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు



గండేపల్లిలో షటిల్ ఆడుతున్న క్రీడాకారులు

1400 మందికి ఉచిత భోజనం



భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

జగ్గయ్యపేట అర్బన్: దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాల స్ఫూర్తితో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరుపేదల కోసం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రాజన్న ఉచితభోజనం కార్యక్రమం శుక్రవారానికి 150వ రోజుకు చేరింది. ఈసందర్భంగా 1400మందికి ఉచితంగా భోజనం వడ్డించినట్లు రాజన్న ఉచిత భోజనం కార్యక్రమ నిర్వాహకులు జీవీడీ ప్రసాద్, దామర్ల అంజనీప్రసాద్ తెలిపారు. ఉచిత భోజన కార్యక్రమం నిరంతరం కొనసాగేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. రాయప్ప, నాగరాజు, సతీష్,పెదపల్లి బుజ్జి, కదీర్, మతీన్, గురవయ్య పాల్గొన్నారు.

హౌసింగ్ ఎండీని కలిసిన ఉదయభాను

1500 ఇళ్లు మంజూరు చేయాలని వినతి



జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను శుక్రవారం విజయవాడలోని రాష్ట్ర హౌసింగ్ ఎండీ లక్ష్మీషాను కలిశారు. తన నియోజకవర్గంలోని ఆయా జగనన్న లేఅవుట్లలో స్థలాలు ఉన్నవారి కోసం 745ఇళ్లు, సొంత స్థలం ఉండి గృహాలను నిర్మించుకోవాలనుకునేవారి కోసం 755 కలిపి మొత్తం 1500ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఇళ్లను త్వరితగతిన మంజూరు చేయాలని కోరగా, లక్ష్మీషా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఉదయభాను తెలిపారు. ఎమ్మెల్యే వెంట హౌసింగ్ ఎన్టీఆర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సునీత, పేట హౌసింగ్ పేట డీఈ శివాజీ, ఏఈ ప్రకాష్, ఇతర అధికారులు ఉన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

జగ్గయ్యపేట అర్బన్ : జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శుక్రవారం తెలిపారు. కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి కౌన్సిలర్లు, ఎక్స్–అఫిషియో సభ్యులంతా హాజరుకావాలని ఆయన కోరారు.

'మిక్'లో క్రికెట్ సెలెక్షన్స్ ప్రారంభం

కంచికచర్ల : వచ్చేనెల ఏడోతేదీన చెన్నైలోని హిందూస్థాన్ యూనివర్సిటీలో జరుగనున్న దక్షిణ భారత అంతర విశ్వ విద్యాలయాల క్రికెట్ పోటీల్లో పాల్గొనే జేఎన్‌టీయూ(కె)జట్టు ఎంపిక ప్రక్రియ కంచికచర్ల మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైంది. ఈ సెలక్షన్స్‌కు జేఎన్‌టీయూ(కె) పరిధిలోని ఐదుజిల్లాలో ఉన్న 35 ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 120 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వంశీకిరణ్ తెలిపారు. సెలక్షన్ కమిటీ సభ్యులు జీపీ రాజు, ఎన్‌వీ రాజకుమార్, వీవీ ఫణీంద్ర, ఎం.సుహాస్, అదనపు పీడీలు సురేష్, వెంకటరమణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన

పరిటాల(కంచికచర్ల): గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా శుక్రవారం కంచికచర్ల మండలంలోని పరిటాలలో రైతులకు అవగాహన కల్పించారు. ముందుగా రైతులతో కలసి పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు మొనేశం మాట్లాడుతూ సరైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా ఆయా పంటల్లో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. విత్తనోత్పత్తిలో పాటించాల్సిన మెలకువలను వివరించారు. వేప, తులసి, కరివేపాకు వంటి పంటలను సాగుచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే విజయకుమార్, విఏఏలు శ్రీనివాసరావు, చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



నందిగామలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: నిరుపేదలపై వైద్యఖర్చుల భారం పడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా ఏడుగురు లబ్ధిదారులకు మంజూరైన రూ.6.45లక్షల చెక్కులను తన కార్యాలయంలో శుక్రవారం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటినుంచి వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. వైద్యం చేయించుకున్నవారితోపాటు చేయించుకునే వారికి సైతం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం కింద సుమారు 3వేల జబ్బులకు వైద్యం అందేలా సీఎం జగనన్న ఈపథకానికి అధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని గుర్తుచేశారు. కంచికచర్ల ఏఎంసీ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, రమణారెడ్డి, నాదెండ్ల నరేంద్ర పాల్గొన్నారు.

పూర్తిస్థాయి విచారణ తర్వాతే ఓట్ల తొలగింపు



ఆశయ్య నాయక్

జుజ్జూరు(వీరులపాడు): డబుల్ ఎంట్రీ ఓట్లను పూర్తిస్థాయి విచారణ తర్వాతే తొలగిస్తున్నట్లు తహసీల్దార్ ఆశయ్య నాయక్ తెలిపారు. జుజ్జూరులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దాపురం, గూడెంమాధవరం గ్రామాల నుంచి ఆన్‌లైన్ ద్వారా ఫారం-7 దరఖాస్తులు 218 వచ్చినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, బిఎల్‌వోలు పూర్తిస్థాయిలో విచారణ జరిపిన తర్వాతే డబుల్ ఎంట్రీ ఓటర్లను తొలగించినట్లు వివరించారు. విచారణను నిష్పక్షపాతంగా నిర్వహించి డబుల్ ఎంట్రీ ఓటర్ల పేర్లతోపాటు మృతి చెందిన, వివాహం చేసుకుని వెళ్లిన వారు, ఆరేళ్లకు పైబడి గ్రామంలో నివాసముండని 202మంది ఓట్లను గుర్తించి వాటిని తొలగించినట్లు తెలిపారు.

ఈవీఎంలపై అవగాహన

కంచికచర్ల : మండలంలోని మున్నలూరులో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం) పనితీరు, ఓటు వేసే విధానంపై గ్రామస్తులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డీటీ షేక్ నాగుల్‌మీరా మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ప్యాడ్, నోటా వంటి కొత్త విధానాలపై అవగాహన కల్పించారు. ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు ఈవీఎంలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.